
# నవభూమి

## జిల్లా అనుబంధం

15 జూన్ ,2025 ఆదివారం పేజీలు:7

www.epaper.navabhoomi.in

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బు మద్యం పంపిణీపై

# నిరసన గళం

- పిఆర్టియులో చీలిక - పోలీసు బందోబస్తు మధ్య కార్యక్రమం
- వివాదాస్పదంగా జిల్లా కమిటీ సమావేశం





**కొత్తగూడెం జూన్ 14 నవభూమి ప్రతినిధి:** ఉపాధ్యాయులు ఎన్నికల్లో ఆదర్శంగా ఉండాలని డిమాండ్ చేస్తూ పీ ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘానికి చెందిన ఓ ఉపాధ్యాయుడు శనివారం పాల్వంచ టీటీడీ కల్యాణ మండపం వద్ద చేపట్టిన ధర్మదీక్ష చర్చనీయంశంగా మారింది. ఇటీవల పీ ఆర్ టి యు నుండి డి వెంకటేశ్వర్లు, రవి తదితరులను సస్పెండ్ చేశారు. ఎంతో ఆదర్శంగా ఉండాల్సిన ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్యం డబ్బు పంపిణీ చేయడంపై పాల్వంచలో జరిగిన పిఆర్టియు జిల్లా కార్యవర్గ సమావేశం నిరసన గళం వినిపించింది. ఇటీవల ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విజయం సాధించిన శ్రీపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన ఈ సమావేశంలో ఇటీవల సస్పెన్షన్ కు గురయిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి వెంకటేశ్వర్లు, సంగమేశ్వరరావు తోపాటు మరో ముగ్గురు తమ నిరసన తెలిపేందుకు వచ్చారు. ఈ సందర్భంగా వాగ్వివాదం, తోపులాట జరిగాయి. పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ సారథ్యంలో సీఐ సతీష్, ఎస్సై సుమన్ లు గొడవ జరగకుండా అడ్డుకున్నారు. అయితే ఈ సమావేశంలో జిల్లా లోని ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూనెం నరసయ్యను జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మ ణ్, దామోదర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయిస్తున్న క్రమంలో ఉపా ధ్యాయులు నిరసన తెలిపారు. అందరు ఉపాధ్యాయుల ఒత్తిడి మేరకు డి వెంకటేశ్వర్లు అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శి గా రవి సంగమేశ్వరరావు తో పాటు మరో ముగ్గురు ప్రమాణస్వీకారం చేశారు. కేవలం పది మంది సభ్యులు




కూడా లేకుండా నరసయ్య చేసిన ప్రమాణ స్వీకారం చెల్లదని ఉపాధ్యాయులు కొందరు ఆరోపించారు. టీటీడీ కల్యాణ మండపం ప్రాంగణంలో జరిగిన కార్యక్రమం ఆద్యంతం ఉద్రిక్తతల మధ్య సాగింది. ఈ సందర్భంగా పిఆర్టియు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ తనను ఎమ్మెల్సీగా గెలిపించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపేందుకు వచ్చిన తాను వేదిక పై మాట్లాడుతున్న క్రమంలో డివి, కొంతమంది వ్యక్తులతో వచ్చి దురుసుగా ప్రవర్తించారని సంఘ నియమ నిబంధన ప్రకారం అతనిని సస్పెండ్ చేశామన్నారు. అయితే ఎన్నికల్లో డబ్బు మద్యం పంపిణీ నిరోధించాలని వేదిక ప్రదేశంలో 50 మంది మహిళ ఉపా ధ్యాయులచే ఎన్ వెంకటేశ్వర్లు అనే ఉపాధ్యాయులు ధర్మదీక్ష నిర్వహించారు. ఇది పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. అయితే 23 మండలాలకు సంబంధించిన ఉపాధ్యాయులంతా డీవీకే అనుకూలంగా ఉన్నామని, సంఘ నిబంధన ప్రకారం నరసయ్య ఎన్నిక చెల్లదన్నారు. జిల్లాలోని 23 మండలాల పిఆర్టియు కార్యదర్శులు, 20 మండ మలాల అధ్యక్షులు తమకు అనుకూలంగా ఉన్నారని గత అధ్యక్షులు డి. వెంకటేశ్వర్లు పేర్కొన్నా రు.

# మతోన్మాదం వల్ల ప్రాథమిక హక్కులకు రక్షణ కరువు

3

### మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



### సింగరేణి డైరెక్టర్ పా బాధ్యతలు

# స్వీకరించిన గౌతమ్ పొట్రు

**కొత్తగూడెం జూన్ 14 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సంస్థ లో డైరెక్టర్ పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ గా (పా) నియమితులైన గౌతమ్ పొట్రు శనివారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటివరకు ఈ బాధ్యతలను డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె. వెంకటేశ్వర్లు అదనపు బాధ్యతగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్. బలరామ్ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ పొట్రుకు శుభాకాంక్షలు తెలిపారు. డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి. ఎం. సుభాని, జీఎం మార్కెటింగ్ ఎన్.వి. రాజశేఖర్ రావు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.



### కాంగ్రెస్ 420 హామీలు నెరవేర్చే దాక

# నిద్రపోనివ్వం

- మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

**కొత్తగూడెం జూన్ 14 నవభూమి ప్రతినిధి:** అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీల హామీ, 420 వాగ్దానాలను నెరవేర్చే దాకా, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వబోమని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు, పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హెచ్చరించారు. రేగా అధ్యక్షతన జిల్లా ఆఫీసు లోపార్టీ మండల, పట్టణ అధ్యక్షులతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన అస్తవ్యస్తమని, సీతారామ ప్రాజెక్టు నీళ్ల విషయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పూర్తి అన్యాయం జరిగిందని వనమా అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పార్టీని గెలిపించుకోవాలన్నారు. కెసిఆర్, కేటీఆ ర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అక్రమ కేసులు పెట్టి కెసిఆర్ కేటీఆర్ లను బదనాం చేయాలని చూస్తున్నారని అన్నారు. కేటీఆర్ కి మళ్లీ రెండవసారి ఏసీబీ రెండవసారి నోటీసులు ఇవ్వడం తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎవరెన్ని కుట్రలు చేసినా కెసిఆర్, కేటీఆర్ లను ఎవరేమీ చేయలేరు తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బి ఆర్ స్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ మంత్రి వనమా ధీమా వ్యక్తం చేశారు.



# కార్మికుల సంక్షేమ బోర్డు ప్రభుత్వాధినంలో ఉండాలి

### భవన నిర్మాణ కార్మికుల డిమాండ్




**సత్తుపల్లి, నవభూమి, జూన్ 14 :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ప్రభుత్వాన్ని ఉండాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని భవననిర్మాణ కార్మికుల అడ్డాల దగ్గర నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పరం చేయాలని ఆలోచన విరమించుకోవాలని ఆయన కోరారు. భారతదేశ వ్యాప్తంగా 1996 కార్మిక చట్టం ప్రకారం వివిధ రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయటం జరిగింది అన్నారు.సంక్షేమ బోర్డు వల్ల భవన నిర్మాణ కార్మికులు అనేక సంక్షేమ ఫలాలు అందుకుంటున్నారన్నారు. ఈ సంక్షేమ ఫలాలను భవన నిర్మాణ కార్మికులకు దూరం చేసే ప్రక్రియలో భాగంగా ఇన్సూరెన్స్ ప్రైవేటు కంపెనీలకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఇందుకోసం కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందన్నారు. ప్రభుత్వం సంక్షేమ బోర్డును ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చే ప్రతిపాదనను నిర్మించుకోవాలన్నారు. బోర్డును కాపాడుకునేందుకు ఈనెల 17న హైదరాబాదులోని సంక్షేమ భవనం ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి తడక మల్ల యోబు, హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్, నందిపాటి శీను, వెంకన్న, కోటేశ్వరావు, శివ, వెంకటేశ్వరరావు, కళ్యాణ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్కే బషీర్ గుండెపోటుతో మృతి



**అశ్వాపురం జూన్ 14 నవభూమి:** అశ్వాపురం మండలం అశ్వాపురం మండల ముస్లిం మైనార్టీ మాజీ అధ్యక్షులు ఎస్కే బషీర్ శనివారం గుండె పోటుతో మృతి చెందారు. బషీర్ 25 సంవత్సరాలుగా సాయి గణేష్ ట్రావెల్స్ బస్సులు సూపర్వైజర్ గా భారజాల కర్మాగారంలో పనిచేశారు. ఆయన ప్రతి ఒక్కరితో ఆప్యాయతతో పలకరిస్తూ బాధలో ఉన్న వారికి సేవలు అందిస్తూ తనకి తోచినంత సహాయ సహకారాలు అందిస్తూ అందరితో మమేకమై కలుపుగోలుతనముతో ఉండేవాడు. ఆయన మరణ వార్త తెలుసుకొని బంధువులు, మిత్రులు శోకసముద్రంలో ఉన్నారు. పలువురు ఆయన భౌతిక దేహానికి పూలమాలలను అర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు

# సీఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీసులు విస్తృత తనిఖీలు

**అశ్వాపురం జూన్ 14 నవభూమి:** అశ్వాపురం మండలంలోని మారుమూల ప్రాంతాలైన మనుబోతుల గూడెం పంచాయతీ పరిధిలోని ఐతయ్య గుత్తి కోయ గుంపు, మల్లయ్య గుంపు లను అశ్వాపురం సిఐ జి అశోక్ ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. గ్రామస్తులందరినీ సమావేశ పరిచి మావోయిస్టులకు సహకరించవద్దని ఎవరైనా కొత్తవారు వచ్చినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని, ఇటీవల కాలంలో వరుస ఎన్కౌంటర్లు అరెస్టుల వలన మావోయిస్టులు ఈ ప్రాంతంలో తలదాచుకునే అవకాశం ఉందని, అలాగే ఇక్కడి వారితో సంబంధాలు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని కావున అటువంటి అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించడం జరిగింది. అలాగే దీనికి సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు





# లోక్ అదాలత్‌లో రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్లే

### ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి



**ఇల్లెందు జూన్ 14 నవభూమి ప్రతినిధి:** శనివారం ఉదయం స్థానిక ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఇల్లందు మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశం కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న పోలీస్ కేసులు రాజీపడదగిన, మనోవర్తి, గృహింస, చెక్ బౌన్స్, ప్రామిసరీ నోటు కేసులు ఇట్టి కేసులలో ఇరువర్గాలు కోర్టుకు వచ్చి రాజీ కుదుర్చుకున్నట్లైతే ఇరురవర్గాలు గెలిచినట్లే అవుతుంది. తద్వారా ఎంతో విలువైన కాలాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చునని, అంతేకాకుండా ఒకసారి లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే పైకోర్టుకు వెళ్లి అప్పీల్ అవకాశం ఉండదని. కక్షిదారులు గ్రామస్థాయిలో పెద్దమనుషుల సమక్షంలో రాజీ చేసుకున్న కేసులలో వారు చేసే అగ్రిమెంట్లకు చట్టబద్ధత ఉండదని, కోర్టుకు వచ్చి లోక్ అదాలత్ ద్వారా రాజీ పడినట్లయితే చట్టబద్ధత ఉంటుందని, కక్షిదారులు పంతాలకు పోకుండా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపినారు. అనంతరం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి చేతుల మీదుగా కక్షిదారులకు మొక్కలు పంపిణీ చేసి విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

- జయప్రదం చేయాలని సిఐటియు పిలుపు



**ఇల్లెందు జూన్ 14 నవభూమి ప్రతినిధి:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎన్ డీ ఏ ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదని, కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే విధంగా కార్పోరేట్ శక్తులకు అనులంగా పనిచేస్తున్నదని, అందులో భాగంగా కార్మికులు 1886నుండి1990 వరకూ ప్రభుత్వాలు, యాజమాన్యాలతో పోరాడి తెచ్చుకున్న 44చట్టాలను నిర్వీర్యం చేస్తూ 29 చట్టాల స్థానే నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని, దానికి వ్యతిరేకంగా శ్రామిక వర్గాలు ఐక్యమై ప్రభుత్వం మెడలు వంచి తమ చట్టాలు పునరుద్ధరించు కోవాలని సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పిలుపు నిచ్చారు. శనివారం ఏలూరి భవన్ లో జరిగిన సిఐటీయూ ఇల్లందు మండల కమిటీ సమావేశం కల్లేపల్లి మరియా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గతనెల 20న జరగవలసిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె దేశ సంక్లిష్ట పరిస్థితుల నేపధ్యంలో జూలై 9కి వాయిదా పడిందని, ఈ సమ్మె రాజకీయ పరిణామాలలో మార్పులు తెచ్చే చరిత్రాత్మక సమ్మె అని, ఈ సమ్మెకు రైతు, వ్యవసాయ కార్మికులు సంపూర్ణంగా మద్దతు నిస్తూ గ్రామీణ హర్తాళ్ కు పిలుపు నిచ్చాయని ఆయన అన్నారు. తాళ్లూరి కృష్ణ మాట్లాడుతూ గ్రామ గ్రామాన కార్మిక పని ప్రదేశాలు నివాస ప్రాంతాల్లో విరివిగా సమ్మె ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈసం వెంకటమ్మ, సుల్తానా, చీమల రమణ, ఫాతిమా, ఉమాదేవి, ఈసం రాధ, చంద్రకళ, మహమూద్, కటకం రాజయ్య, భద్రు, రమేష్, నజీర్ లక్ష్మణ్ రావు, హుస్సేన్, బోయిన పద్మ, రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో అరాచకాలను అరికట్టాలి

## సిపిఎం పార్టీ డిమాండ్

**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 14:** మండల పరిధిలోని భీమవరం రాజకీయాలకు అతీతంగా ప్రశాంతంగా ఉన్న గ్రామంలో అభివృద్ధి పేరుతో అరాచకాలు సృష్టించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నవ్యక్తిపై అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు డిమాండ్ చేశారు. భీమవరం గ్రామంలోని కామ్రేడ్ బోడేపూడి భవనం నందు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దివ్వల వీరయ్య ఆధ్వర్యంలో శనివరం విలేకరుల సమావేశాన్ని నిర్వ హించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పరుస్తామని చెబుతూ ఒక వ్యక్తి గత ప్రభుత్వం ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనం ఫెన్సింగ్ రాళ్లను,వైరునుతొలగించి అక్రమంగా 190 సర్వేనెంబరుభూమిలోదౌర్జన్యంగాఫెన్సింగ్ ఏర్పాటు చేశారని అన్నారు.ఈ భూమి తనదే అంటూ గ్రామంలో వివాదాలు సృష్టిస్తున్నాడని అన్నారు.గ్రామంలో గల నక్కలవాగువెడల్పు చేసేక్రమంలోప్రభత్వం రైతుల పంటలకు నీటి వసతి కోసం లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన చెక్ డ్యామును ధ్వంసం చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగ పరిచాడని ఆవేదన వ్యక్తం చేశారు.చెక్ డాం ధ్వంసం చేయడం వలన వరదలువస్తే గ్రామంమీదకివచ్చే అవకాశం ఉందని అన్నారు.పల్లెప్రకృతి వనానికి రక్షణగా చుట్టూ ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ రాళ్లు వైర్లు,చెట్లను, చెక్ డ్యాముును తన స్వార్థం కోసం ధ్వంసం చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,గత కొన్ని సంవత్సరాలుగా ప్రశాంతంగా ఉన్న గ్రామంలోతనరాజకీయ ఆదిపత్యం కోసం ప్రాకులాడుతూ అభివృద్ధి ముసుగులో గ్రామంలో వివాదాలు,అరాచకాలు సృష్టిస్తున్న వ్యక్తిపై సంబంధిత శాఖల అధికారు లు స్పందించి చర్యలు చేపట్టి గ్రామంలో శాంతి భద్రతలు నెలకొల్పాలని వీరయ్య కోరారు.ఈ కార్యక్రమంలో నల్లమోతు హనుమంతురావు,సగ్గుర్థి సంజీవరావు, నాగులవంచ వెంకట్రామయ్య,గొల్లపూడి చిన్నకోటేశ్వరరావు,గొల్లపూడి నారాయణ ,దివ్వెలవీరాంజనేయులు,సామినేని మహేష్,మందడపు భాస్కరరావు,సామినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమం,అభివృద్ధే లక్ష్యం

**పినపాక ఎమ్మెల్యే పాయం**

**కోటి రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్లు ప్రారంభం**







**అశ్వాపురం జూన్ 14 నవభూమి:** అశ్వాపురం మండలంలో కోటి రూపాయల విలువగల అభివృద్ధి పనులను కళ్యాణపురం, మిట్టగూడెం, బట్టీల గుంపు, అమ్మగారిపల్లి, జగ్గారం పంచాయతీలలో సుమారు కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను శనివారం ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. అశ్వాపురం మండల ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ 2024-25 గ్రాంట్ క్రింద మంజూరైన 2.65 కోట్ల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్ల కు గాను సుమారు ఒక కోటి రూపాయల విలువగల సీసీ రోడ్ల ను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో దశల వారీగా సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి ముత్యాలరావు, పంచాయతీ రాజ్ డిఈ వెంకటేశ్వర్లు, ఏఈ చారీ, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిత్య అన్వేషకుడే కమ్యూనిస్టు: సిపిఎం

**ఇల్లెందు జూన్ 14 నవభూమి ప్రతినిధి:** ప్రజాసమస్యలను అన్వేషస్తూ వాటిని పరిష్కరించే వరకు నిత్యం పనిచేసేవాడే కమ్యూనిస్టు వాది అని సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ అన్నారు. పార్టీ సీనియర్ నాయకుడు 15వ వార్డు వాసి అమరజీవి రాంప్రసాద్ బయ్యా 10వ వర్ధంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయం నందు అయన చిత్రపటానికి సీఐటీయూ నాయకులు ఎండీ అబ్బాస్ పూలవేసి నివాళులు అర్పించిన అనంతరం అయన మాట్లాడుతూ తొలితరం నాయకులతో పార్టీ ఉద్యమం కోసం చివరి వరకు పోరాడిన మంచి కార్యకర్త రాంప్రసాద్ బయ్యా అని, అలాంటి కార్యకర్త బౌతికంగా లేనప్పటికి అయన పార్టీకి చేసిన సేవ మర్వలేనిదని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమములో పార్టీ నాయకులు తాళ్ళూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, కోడెం బోస్, వజ్జ సురేష్, రామ్ బరోస్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# టియుసిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

◆ **గోడ పత్రికను ఆవిష్కరించిన ఏదులాపురం**

**జూలూరుపాడు, జూన్ 14 (నవభూమి ప్రతినిధి)** టియుసిఐ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభ జూన్ 21,22 తేదీలలో నిజామబాద్ జిల్లా కేంద్రం లో జరుగనున్నాయని యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కస్తూరి బా గాంధీ గురుకుల విద్యాలయంలో వర్కర్స్ తో కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 21వ తేదీన భారీ కార్మిక ప్రదర్శన,బహిరంగ సభ జరుగుతుందని, 22వ తేదీన ప్రతినిధులు మహా సభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభలో యూనియన్ అఖిల భారత అధ్యక్షులు అమ్రిష్ పటేల్ పాల్గొని ప్రసంగిస్తారని కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ప్రతినిధుల మహాసభ ఉన్నత విద్య మండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి ప్రారంభిస్తారని తెలిపారు. కస్తూరి భా పాఠశాలల్లో పనిచేస్తున్న కార్మికుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు. 9700 రూపాయల చాలీచాలని జీతంతో అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000 చెల్లించాలని




డిమాండ్ చేశారు. ఈ మహా సభలో దేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు ఎండగడతామని తెలిపారు. ఈ మహా సభలకు తెలంగాణలోని కెజిబివి,సింగరేణి,బీడీ,మున్సిపల్,భవన నిర్మాణరంగం, గ్రామపంచాయతీ,పాఠశాల మధ్యాహ్న భోజనం,మిషన్ భగీరథ,ఆశా కార్య కర్తలు, అంగన్వాడి వర్కర్స్ తదితర రంగాలలో పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మికులు పాల్గొని ఐక్యత చాటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజిబివి కార్మికులు అరుణ,రమాదేవి, స్వరూప, నిర్మల, సునీత,కళ్యాణి,శిరీష,రజిత,స్రవంతి,రాధ పాల్గొన్నారు.

# మతోన్మాదం వల్ల ప్రాథమిక హక్కులకు రక్షణ కరువు

◆ **విద్యా పరిరక్షణ కమిటీ చైర్మన్ రమేష్ పట్నాయక్**

◆ **బత్తుల స్ఫూర్తితో ఉద్యమించాలి**

◆ **మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య**

**సత్తుపల్లి, నవభూమి, జూన్ 14 :** మను ధర్మాన్ని రక్షించేందుకే బీజేపీ పాలనలో కాషాయ సంఘ పరివారం మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తోందని విద్యా పరిరక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ రమేష్ పట్నాయక్ అన్నారు. శనివారం సత్తుపల్లి కళాభారతిలో బత్తుల వెంకటేశ్వరరావు జీవన రేఖలు పుస్తకావిష్కరణ జరిగింది. అనంతరం బత్తుల మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు కొండపల్లి విజయకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో మతోన్మాదం,మను ధర్మం అంశం పై రమేష్ పట్నాయక్ మాట్లాడుతూ వర్ణ ధర్మం వలన భారతదేశంలో నిచ్చెనమెట్ల సమాజం ఆర్భవించిందన్నారు. మనుధర్మం, మతోన్మాదం జోడిడ్ల లాంటివన్నారు. వీటి వల్ల మత,కుల,భాషా, ప్రాంతీయ,లింగ ఆధిపత్యాలు పెరుగుతాయన్నారు. ఇవన్నీ విడదీయలేని ఒకే చెట్టుకు కొమ్మలాంటి వన్నారు. మతోన్మాదం వల్ల స్వాతంత్రోద్యమ పోరాట ఫలితంగా రాజ్యాంగంలో సాధించుకున్న ప్రాథమిక హక్కులపై దాడి జరుగుతుందన్నారు. కార్మికులు, రైతులు, ఉద్యోగులు,ఇతర అన్ని వర్గాల ప్రజలు తమ హక్కులను కోల్పోతారని పేర్కొన్నారు. మధ్యయుగాల్లో కూడా అన్ని మతాల ప్రజలు సామరస్యంగా కలిసిమెలిసి జీవించారని గుర్తు చేశారు. ఆనాడు మత ఘర్షణలు జరగలేదన్నారు. రాజ్య విస్తరణ కోసమే ఆనాడు యుద్ధాలు జరిగాయి తప్ప మతవ్యాప్తి కోసం జరగలేదన్నారు. భక్తి ఉద్యమం కూడా వ్యాప్తి చెందిందన్నారు. బత్తుల స్ఫూర్తితో ఉద్యమించాలి మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య నక్సల్బరీ, శ్రీకాకుళ ఉద్యమ పోరాట స్ఫూర్తితో దోపిడీ పీడనలేని సమాజం కోసం బత్తుల వెంకటేశ్వరరావు తమ జీవితాన్ని త్యాగం చేశారని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి నరసయ్య అన్నారు. బత్తుల స్ఫూర్తితో నేటి యువత సమ సమాజం కోసం నడుం బిగించాలన్నారు. సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1969







లో జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో బత్తుల వెంకటేశ్వరరావును ఆనాటి పాలకులు పొట్టన పెట్టుకున్నారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం నేడు యువత పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత శివలింగం, బత్తుల వెంకటేశ్వరరావు మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు కూకలకుంట రవి, దారా కృష్ణారావు, వరదాచారి, ఎ.లింగారావు, బురహాన్, చిట్టి సత్యనారాయణ, కొత్తా శ్రీను,పిల్లి మల్లికార్జున్ , కాటినేని శ్రీనివాసరావు, ట్రేడ్ యూనియన్ నాయకులు ఎ. వెంకటరెడ్డి, అమర్లపూడి శరత్ , మాస్ లైన్ నాయకులు గంటా శ్రీనివాసరావు, గోకినేపల్లి లలిత, బీరెల్లి లాజర్,తాటి రాజు ,బత్తుల వెంకటేశ్వరరావు, ట్రస్ట్ లైబ్రేరియన్ యనమాల కృష్ణయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపు పిల్లలకు టీషర్టుల పంపిణీ

**కొత్తగూడెం జూన్ 14 నవభూమి ప్రతినిధి:** సమ్మర్ క్యాంపు పూర్తయిన సందర్భంగా సమ్మర్ క్యాంపుకు వచ్చిన పిల్లలకు కోచ్ రియాజ్ మహమ్మద్ ఆధ్వర్యంలో రామవరం నజీర్ క్లాత్ స్టోర్, జాకీర్ కిరాణం, సుభాష్ ప్రోత్సాహంతో టీషర్ట్ లు అందించారు. టీ షర్ట్ ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా క్రీడాకారాధికారి పరంధామ రెడ్డి, మోటార్ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రావు, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ రజాక్, పిల్లలకు టీ షర్టు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడాకారుల అధికారి మాట్లాడుతూ సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో భాగంగా గ్రామాలలో పిల్లలను ఈ విధంగా ప్రోత్సహించడం చాలా సంతోషంగా ఉందని కొత్తగూడెం ఏరియాలోనే ఎక్కువ మంది పిల్లలు ఇక్కడే ఉన్నారని దీనికి కృషి చేసిన కోచ్ రియాజ్ ఆశాని అభినందించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్ స్పోర్ట్స్ అసోసియేషన్ మహీదర్, న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ ప్రెసిడెంట్ బాబ్జి, మాటపర్తి రమేష్, జామలయా, వెంకటేశ్వర్లు, సత్తర్ రామవరం ప్రముఖులు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు నేస్తం కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

## ■ కలెక్టర్ జితేష్ వి.పాటిల్




**కొత్తగూడెం జూన్ 14 నవభూమి ప్రతినిధి:** ఈ నెల 16 సోమవారం జరుగు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడుతారని, ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. సోమవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సాయంత్రం నాలుగు గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడుతున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సోమవారం అన్ని రైతు వేదికలను పండుగ వాతావరణంలో మామిడి తోరణాలు,రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు.ఆడియో, వీడియోలో ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరిచూసుకోవాలని ఏవైనా సమస్యలు ఉంటే రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలను పలకాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అవుతున్నదో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. రైతు వేదికలకు పెద్ద ఎత్తున రైతులు హాజరవుతారు కాబట్టి, రైతు వేదికల వెలుపల ఏబిసిడి డ్రైవ్ పై అవగాహన కల్పించే విధంగా స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమానికి రైతు వేదిక పరిధిలో మునగ సాగు చేపట్టి లబ్ధి చేకూరిన రైతులను ఆహ్వానించి వారి ద్వారా ఇతర రైతులకు మునగ సాగు ద్వారా వచ్చే లాభాలపై అవగాహన కల్పించాలన్నారు. రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏపీఎంలు కూడా హాజరు కావాలని, దాని ద్వారా వారు మహిళా సమైక్య సభ్యులకు అజోల్ల పెంపకం, బయోచార్ తయారీ, చేపల పెంపకం తదితర వాటిపై సభ్యులకు అవగాహన కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని కలెక్టర్ సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో దేశం మొత్తం జిల్లా వైపు చూస్తుందని దీనికి సహకరించిన ప్రతి అధికారి, ఉద్యోగస్తులను కలెక్టర్ అభినందించారు. రానున్న వర్షాకాలంలో ఎక్కడైతే వర్షం నీరు నిలుస్తుందో అక్కడ వెంటనే ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.

# వెంకటేశ్వరునికి ఘనంగా ప్రత్యేక పూజలు



**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 14 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శనివారం ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ఘనంగా సర్వాంగాభిషేకం నిర్వహించారు.స్వామివారు,అమ్మవార్లు ముత్యాలకవచ అలంకారరూపంతో భక్తులకు దర్శనమిచ్చారు.స్వామి వారికి అమ్మవార్లకు నిత్యకళ్యాణంలో భాగంగా ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో నిత్యకల్యాణమును అంగ రంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తమమొక్కులు చెల్లించుకున్నారు. మహిళ భక్తులు పొంగళ్ళుచేసి స్వామివారికి నివే దన సమర్పించారు.నూతన వాహనదారు లు తమవాహనాలకు స్వామివారి సన్నిధి లోవాహనపూజలునిర్వహించుకున్నారు.ఆలయానికి వచ్చినభక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈకార్యక్రమంలో ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి,ఈవో కొత్తూరు జగన్మోహన్రావు,సూపర్నెంటెడ్ విజయ కుమారి,సీనియర్ అసిస్టెంట్ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్,వేద పండితులు విజయ కృష్ణ,సాయి అభిలాష్ శర్మ,అర్చకులు రాజీవ్ శర్మ,ఎం వెంకట రమణ,మురళీమోహన్ శర్మ,కే రామకృష్ణ శాస్త్రి,ఎం రఘురామకృష్ణ శాస్త్రి, ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# నీట్ ఫలితాలలో ఖమ్మం శ్రీచైతన్య విద్యార్థుల అద్భుత ప్రతిభ



**ఖమ్మం, నవభూమి జూన్ 14:** నీట్–2025 పరీక్షా ఫలితాలలో శ్రీచైతన్య, ఖమ్మం విద్యార్థులు జాతీయ స్థాయిలో 267, 541 వంటి 1000లోపు ఆలిండియా టాప్ ర్యాంకులతో పాటు 1229, 2801, 3104, 3255, 3658, 4175, 4445, 4481 ర్యాంకులతో, దేశంలోని ప్రముఖ మెడికల్ కళాశాలలతో పాటు రాష్ట్రంలోని గాంధీ, ఉస్మానియా వంటి టాప్ మెడికల్ కళాశాలలో ఇంటర్మీడియట్ తో పాటు సుమారు 60మంది విద్యార్థులు అత్యధిక మెడికల్ సీట్లు పొందే ఫలితాలను వివిధ కేటగిరిలలో సాధించి విజయ కేతనం ఎగురవేశారు. అదే విధంగా ఆలిండియా 1000 లోపు 2 ర్యాంకులు, 3000లోపు 6 ర్యాంకులు, 5000లోపు 11 ర్యాంకులు, 10000లోపు 17 ర్యాంకులు, 15000లోపు 24 ర్యాంకులు, 20000లోపు 52 ర్యాంకులు వంటి అత్యుత్తమ ఫలితాల విశ్లేషణతో ఖమ్మం శ్రీ చైతన్య అగ్రస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ మారుతున్న విధానాలకు అనుగుణంగా విద్యా ప్రణాళికను తయారు చేసి దానికి తగిన అత్యుత్తమ స్థాయి బోధన సిబ్బందిని విద్యార్థులకు కల్పించడం వలన తమ విద్యార్థులకు జాతీయ స్థాయి ప్రతిష్టాత్మకమైన పోటీ పరీక్షలలో సునాయాసంగా ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులను సాధించగలుగుతున్నారని అన్నారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, అకడమిక్ డైరెక్టర్ బి. సాయిగీతిక, డి.జి.యమ్ సి.హెచ్. చేతన్ మాథుర్, ఎగ్జిక్యూటివ్ డీన్ ఎన్.ఆర్.యస్.డి వర్మ, డీన్ జె.కృష్ణ, ఎ.జి.యం.లు సి.హెచ్. బ్రహ్మం, జి. ప్రకాష్, జి. గోపాలక్రిష్ణ, ప్రిన్సిపాల్స్ మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలియజేసారు.

# ఘనంగా సిపిఐ అశ్వారావుపేట మండల 16వ మహాసభ

## ◆ ప్రజలతో మమేకమవ్వండి:జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా ◆ నూతన కార్యాలయం ప్రారంభం








**కొత్తగూడెం / అశ్వారావుపేట జూన్ 14 నవభూమి ప్రతినిధి:** సిపిఐ అశ్వారావుపేట మండల సమితి ఆధ్వర్యంలో 16వ మండల మహాసభ శనివారం ఘనంగా జరిగింది. సీనియర్లు, యువకులతో కూడిన 49 సభ్యులతో మండల కౌన్సిల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో 12 మందిని మండల కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ మండల సీనియర్ నాయకులు ప్రస్తుత అశ్వారావుపేట సిపిఐ మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ ను మండల ఇన్చార్జిగా,వగెల అర్జునరావును మండల కార్యదర్శిగా, సహాయ కార్యదర్శిలుగా చిన్నయ్య, కోర్స తిరుపతిరావు, ముక్కంటి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె. సాబిర్ పాషా సిపిఐ జెండాను ఆవిష్కరించి సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ రజబలి పేరుతో నిర్మించిన నియోజకవర్గ కార్యాలయాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ అశ్వారావుపేట నూతన మండల కౌన్సిల్కు ఆయన అభినందనలు తెలియజేశారు.మండల కార్యవర్గంలో ఎన్నికైన ప్రతి ఒక్క సభ్యుడు చురుకుగా పనిచేస్తూ పార్టీని ముందుకు నడిపించడానికి కృషి చేయాలని అదేవిధంగా ప్రజలతో మమేకమై పనిచేస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వారి సమస్యలపై పోరాటం చేయాలన్నారు. వంద సంవత్సరాల చరిత్ర ఉన్న పార్టీ సిపిఐ పార్టీ అని బూర్జువ పార్టీలకు వ్యతిరేకంగా ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో ఉద్యమాలను చేసిన ఘనత సిపిఐ పార్టీకుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నాయని వారికి త్వరలోనే గుణపాఠం చెబుతామని, దేశవ్యాప్తంగా ఉన్న కమ్యూనిస్టులు అందరూ ఏకమై కులమత బేధాలు లేకుండా ఎటువంటి వ్యత్యాసాలు చూడకుండా ప్రజాభీష్టం మేరకు ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూ మండల కార్యవర్గంలో ఎన్నికైన ప్రతి ఒక్క సభ్యుడు మండలంలో పార్టీ అభివృద్ధికి తోడ్పడుతూ పార్టీని మరింత ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఉందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి పంచాయతీలో మన అభ్యర్థుల ఎంపికలో, వారి గెలుపులో మండల కమిటీ సభ్యుల పాత్ర చాలా కీలకమన్నారు. పంచాయతీ ఎన్నికలలో వీలైనన్ని స్థానాలలో గెలిచే విధంగా ప్రయత్నం చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ నూకవరపు విజయకాంత్, డివిజన్ కమిటీ సభ్యులు జోగిరాజు, జాయింట్ సెక్రటరీలు సయ్యద్ జాకీర్, జక్కం బలరాం, ఏఐటీయూసీ నాయకులు పటాన్ జలాల్, అనిల్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలన కాదిది - నయ వంచన పాలన

**కొత్తగూడెం -నవభూమి:** ప్రజా పాలన అంటూ ప్రచారం చేసుకుంటున్న రేవంత్ సర్కార్ది నయవంచక పాలన అని బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగల రాజేందర్, భద్రాచలం పార్టీ ఇన్చార్జి రామకృష్ణ అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో పట్టణ, మండల అధ్యక్ష, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై చర్చించి మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 వాగ్దానాలను నెరవేర్చే దాకా ప్రభుత్వంపై ఉద్యమాలు చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అస్తవ్యస్తమని, సీతారామ ప్రాజెక్టు నీళ్ల విషయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పూర్తి అన్యాయం జరిగిందన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తోందని, ఎన్ని కేసులు పెట్టిన అదిరేది బెదిరేది లేదన్నారు. మాజీ సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను విచారణల పేరుతో వేధించడం వల్ల ఒరిగేదేమి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలో భాగంగానే కేటీఆర్కు రెండోసారి ఏసీబీ నోటీసులు ఇచ్చారని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. సీతమ్మ బరాజ్ తో జిల్లా రైతాంగానికి నీళ్లు ఇవ్వాలని డిమాండు చేశారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ జిల్లా రైతులకు, ప్రజానీకానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్కు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ శ్రీమతి కాపు సీతామహాలక్ష్మి, పార్టీ అన్ని అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు, ఐదు నియోజకవర్గాల ముఖ్య నాయకులు.

# మొరంపల్లి బంజర పీహెచ్‌సిని తనిఖీ చేసిన డైరెక్టర్ హెల్త్ రవీందర్ నాయక్






**కొత్తగూడెం జూన్ 14 నవభూమి ప్రతినిధి:** ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్ మోరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం సందర్శించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఎల్. భాస్కర్ నాయక్ సమన్వయం చేశారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ జయలక్ష్మి, డాక్టర్ ఆర్. పి. చైతన్య ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ మధువరన్, డాక్టర్ పుల్లా రెడ్డి డైరెక్టర్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించడానికి సమన్వయంతో ముందుకు వెళ్లాలని డాక్టర్ రవీందర్ నాయక్ నొక్కి చెప్పారు. గర్భిణీ స్త్రీల 100 శాతం నమోదు, నాల్గవ ప్రసవానికి ముందు తనిఖీ పూర్తి చేయడం, రక్తహీనతను ముందస్తుగా గుర్తించడం, చికిత్స చేయడం, ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో సంస్థాగత ప్రసవాలను ప్రోత్సహించడం గురించి ఆయన నొక్కి చెప్పారు. అనవసరమైన సిజేరియన్ (సి-సెక్షన్) ప్రసవాలను తగ్గించాల్సిన అవసరాన్ని కూడా ఆయన చేశారు. సుదూర చేరుకోలేని ప్రాంతాలను గుర్తించి, ఆశించిన డెలివరీ తేదీ సమీపిస్తున్న గర్భిణీ స్త్రీలను సురక్షితమైన డెలివరీ కోసం ముందుగానే సమీపంలోని ఆరోగ్య కేంద్రాలకు తరలించడానికి ఏర్పాట్లు చేయాలని డైరెక్టర్ బృందానికి సూచించారు.

## ఉదయ్‌ను సత్కరించిన నహీం ఖురేషి

**కొత్తగూడెం జూన్ 14 నవభూమి ప్రతినిధి:** టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా శనివారం రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నహీం ఖురేషి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఎం.ఏ వహాబ్, జమీల్, జమాల్ పాల్గొన్నారు



# నాన్నను అయితే తప్ప తెలియలేదు నాన్నా నీ విలువ



అవును. ఆ స్థాయికి వెళితేగాని తెలియదు నాన్న విలువ. ఆయన పడే కష్టం. ఆయన పడే భాధ. ఆయన చేసే త్యాగం. అసలు ఇన్ని భాధ్యతలు అంత సక్రమంగా ఎలా నిర్వర్తించగలిగాడు అనే ఆలోచన వస్తేనే ఆశ్చర్యంగా ఉంటుంది. నాన్న చేయి పట్టుకుని నేర్పిన నడక, వొళ్ళో కూర్చో పెట్టుకుని చెప్పిన మాటలు, వీపు మీద వేసిన దెబ్బలు పిల్లల బంగారు భవిష్యత్తుకు ఎంత దోహదపడతాయో మాటల్లో చెప్పలేము. ఎపుడు వెళతాడో ఎటు వెళతాడో తెలీదు. సాయంత్రానికి నలిగిపోయిన చొక్కాతో వచ్చి, మరక అంటిన జేబులో డబ్బు తీసి అమ్మ చేతికి ఇస్తాడు. ఆడి అలిసిపోయి నిద్ర పోతున్న పిల్లల ముఖాలు చూసి అప్పటి వరకు పడ్డ కష్టాన్ని మరిచిపోయి నవ్వుతాడు. నాన్నకు ఇది అంతం లేని జీవన చక్రం. నాన్నలా ఉండటం నిజంగా కష్టం.అందుకే, నాన్న అనే పదం, అందరూ మోయలేని ఒక బరువు, అందరూ నిలబెట్టుకోలేని పరువు, అందరూ తీసుకోలేని ఒక భాధ్యత, అందరికీ దొరకని ఒక అదృష్టం, అందరూ పొందలేని ఒక గౌరవం, అందర్నీ వరించని ఒక వరం, అందరూ పెట్టుకోలేని ఒక బిరుదు, అందరూ నిర్వర్తించలేని ఒక పదవి. ఇలా రాసుకుంటూ పోతే ఒక పేజీ కాదు ఒక పుస్తకం కూడా సరిపోదు. గది లోపల భార్య పురిటినొప్పులతో అరుస్తుంటే, ఆందోళన చెందుతూ ఆసుపత్రి బయట అటు ఇటూ తిరిగి, ఎక్కడో చిన్నగా వినపడ్డ తన బిడ్డ ఏడ్పు విని, ఆనందంతో నాలుగు కన్నీటి చుక్కలు కార్చి, తన ప్రపంచానికి నాన్న అనే ఓ గొప్ప రాజుని చేసి, నెత్తిన కిరీటాన్ని పెట్టిన తన బిడ్డని ముద్దాడి, విశ్వాన్ని జయించినంత ప్రశాంతంగా పడుకుంటాడు నాన్న. ఆ క్షణం నుంచి నిలుపుదల లేని యంత్రంలా నిరంతరం శ్రమిస్తూనే ఉంటాడు. కాలి గిట్టలు అరిగిపోయి రక్తం కారుతున్నా, చెర్నాకోలా దెబ్బలు వీపు మీద మోత మొగిస్తున్నా, మెడ మీద కాణీ బలవంతంగా కిందకు తొక్కుతున్నా, ఎలాంటి బెదురు లేకుండా బండిని లాక్కు పోతున్న మొండి ఎద్దులా నాన్న తన భాధ్యతల్ని మోస్తూనే ఉన్నాడు. అనంత సముద్రంలో ఆటు పోట్లను తట్టుకుంటూ పోయే ఓడలా అందరి జీవితాలను తన భుజాల పైన వేసుకుని ఒక్కడే వెళతాడు.తన కోసం అనే స్వార్థాన్ని ఇసుక రేణువు అంత అయినా లేకుండా నిస్వార్థంగా జీవితాన్ని పిల్లల కోసం అంకితం చేసిన త్యాగ జీవి నాన్న. కష్టం కాలి గోటి దగ్గరకు కూడా రాకుండా ఎదురు నిలబడి కాపాడే యోధుడు నాన్న. పిల్లలు ఎదిగి, నిలబడటానికి లోపల వెన్నెముక ఉంటే, వాళ్ళు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి, నిలబడటానికి బయట ఉండే వెన్నెముక నాన్న. ఖండాలు దాటి పోయి పిల్లలు విజయాలు సాధిస్తుంటే ఇంట్లో ఓ మూలన కాలు మీద కాలు వేసుకుని కూర్చుని మీసం మెలేస్తూ నవ్వుతాడు నాన్న. కొడుకో కూతురో గెలిచినపుడు వాళ్ళ నాన్నగా తన ఫోటో పేపర్లో వస్తే చూసుకుని ఎగిరి గంతేసే అమాయకుడు నాన్న. నాన్న స్థానం ఎంత గొప్పది అంటే దానికి ప్రత్యామ్నాయం లేదు. ఇంకోకర్ని నాన్న అని పిలవలేరు. అసలు ఒప్పుకోరు. అంత పవిత్రమైన నాన్న పదవి పొందాలంటే ఎంతో అదృష్టం చేసుకుని ఉండాలి. డబ్బు ఉన్నా లేకున్నా నాన్న స్థానం ఒకటే. తనకి ఆ స్థానం ఇచ్చిన పిల్లలు తనలా కష్ట పడకుండా ఉన్నతంగా బతకాలి అని నాన్న పడే వేదన ఎవరికీ తెలియదు. నాన్న ఆలోచనా అర్థం కాదు. అర్థం అయ్యేసరికి బహుశా నాన్న ఉండక పోవచ్చు. అలా జరిగితే వాళ్ళంత దురదృష్టవంతులు ఇంకొకరు ఉండరు. తన విశ్రాంత సమయాన్ని తెలుసుకుని జాగ్రత్తగా చూసుకోవడం పిల్లలుగా అందరి భాధ్యత. ప్రేమతో ముద్దాడిన నాన్న నోటికి ఓ ముద్ద అన్నం పెట్టడం, తన గుండెలపై పడుకో బెట్టుకున్న నాన్నకు ఓ మంచం ఇవ్వడం, తాను ఇంట్లో ఉండకపోయినా పిల్లలకు ఇల్లు ఇచ్చిన నాన్నకు ఇంట్లో ఓ చోటు ఇవ్వడం, ఓపిక ఉన్నంతవరకు సంపాదిస్తూ పిల్లలతో గడిపే సమయం పొందలేని నాన్నతో కలిసి ఉండటం అందరి కర్తవ్యం. అదే ఆయనకు ఇచ్చే గౌరవము, గుర్తింపు. ఆ వయసులో అంతకన్నా ఎవరూ ఇంకేం చేయలేరు.



**రామ్ సంకుల, రీసెర్చ్ అనలిస్ట్**
**అశ్వారావుపేట, సెల్: 9603939033**

## వర్గ పోరాటాల ద్వారా

# పార్టీని బలోపేతం చేయాలి

- ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సభ్యుడు పని చేయాలి
- సిపిఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు

**కామేపల్లి,నవభూమి,జూన్ 14 :** సిపిఎం వైరా డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులు కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో రెండో రోజు శనివారం పార్టీ రాష్ట్ర నాయ కులు పొన్న వెంకటేశ్వరరావు పార్టీ సభ్యుల పని పద్ధతులపై క్లాస్ బోధించారు.ప్రిన్సిపాల్ గా పార్టీ డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం వ్యవహరిం చారు.రాష్ట్రంలో రాష్ట్రంలో దేశంలో అన్ని రకాల ప్రజలు అనేక సమస్యలతో సతమత మవుతున్నారు అన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రతి సభ్యుడు కృషి చేయాలని, పేదలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ,రైతుల కల్తీ విత్తనాలను అరిక ట్టాలని,ఎరువులు రైతులకు సబ్సిడీతో అందించాలని, బోనస్సు వెంటనే వేయాలని, నిరుద్యోగ సమస్యను పరిష్క రించాలని కోరారు.ఆ సమస్య లపై ప్రజలను పోరాటాల ద్వా రా పరిష్కారం అయ్యేటట్టు పనిచేయాలని పిలుపునిచ్చా రు.ప్రజల తరఫున ప్రజా సమస్యల పట్ల నికరంగా నిలబడేది సిపిఎం పార్టీ కార్యకర్తలే అని అన్నారు. ప్రజా దోపిడికి వ్యతిరేకంగా పోరాడా ల్సిన సమయం ఆసన్నమైంద ని అన్ని రకాల ప్రజలను పెట్టబ డుదారులు దోపిడీ చేస్తున్నార ని అవకాశం గా ఆసరాగా చే సుకొని కల్తీ విత్తనాలు,కల్తీ పురుగుమందులతో బడా కంపెనీలు దోపిడీ చేస్తుందని వాటిని అరికట్టే దాంట్లో ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. సమస్యలను పరిష్క రించాలని పరిష్కారాన్ని కృషి చేయాలని పిలుపునిచ్చారు, రాజకీయ అర్థశాస్త్రం అంశం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ బోధించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ ,తాళ్లపల్లి కృష్ణ,కొండెబొ యిన నాగేశ్వరావు,సుంకర సుధాకర్ మండల కార్యదర్శి లు అంబటి శ్రీనివాసరెడ్డి, కుందనపల్లి నరేంద్ర,దొంతె బొయిన నాగేశ్వరావు,చెరు కుమల్లి కుటుంబరావు,బాణా ల శ్రీనివాసరావు,వింజం నాగ భూషణం,బాదవత్ శ్రీనివా స్,అడప ఉపేందర్,రాయల సత్యనారాయణ, హుస్సేన్, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.



నవభూమి



## ఘనంగా పునీత ఆంథోని వారి దేవాలయ ప్రతిష్ట మహోత్సవం





**అశ్వారావుపేట టౌన్ జూన్ 14 నవభూమి:** అశ్వరావుపేట మున్సిపాలిటీలోని నెహ్రూ నగర్ కొత్త పేరాయిగూడెం లో పునీత ఆంథోని వారి దేవాలయ ప్రతిష్ట మహోత్సవం ఫాదర్ రెవరెండ్ టోనీ ప్రసన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ టోనీ ని మాట్లాడుతూ పునీత ఆందోళన వారి గుడి పండుగ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పునీత ఆంథోని వారు అద్భుతాల ఆంటోనీ అని ఏవైనా వస్తువులు తదితరులు పోగొట్టుకుంటే ఆంటోనీ వారిని ప్రార్థిస్తే అవి తిరిగి దొరుకుతాయని విశ్వాసం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి దమ్మపేట స్కూల్ కరస్పాండెంట్, గుడ్ న్యూస్ స్కూల్ కరస్పాండెంట్ బినయ్, ఫాదర్ కిరీటి, ప్రిన్సిపల్ సిస్టర్ టెన్సి, రోస్లీ, సిస్టర్ మేరీ జాన్ అలాగే సంఘ కాపరులు జోసెఫ్, శ్యాంసుందర్ అశ్వరావుపేట, అచ్యుతాపురం, నెహ్రూ నగర్, పాత పేరాయిగూడెం గ్రామాల నుంచి సంఘ పెద్దలు జుజ్జారపు రాంబాబు, తగరం నిర్మల, వేలేటి పార్వతి, రాజేశ్వరి, మద్దాల దేవి, రాములమ్మ, కొనకళ్ళ శేఖర్, బొడ్డపాటి ప్రసాదు, తగరం జగన్నాథం, దావీదు, ఆనంద్, బేబీ, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా టియుడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ జన్మదిన వేడుక

**కొత్తగూడెం జూన్ 14 నవభూమి ప్రతినిధి:** టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ జన్మదిన వేడుక శనివారం సూర్య ప్యాలెస్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల నుంచి యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులు ఇమంది ఉదయ్ కుమార్ ను ఘనంగా సన్మానించి మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఉదయ్ కుమార్ రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులను అలంకరించాలని, ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని వక్తలు ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, జర్నలిస్టులందరి సమక్షంలో ఉదయ్ కుమార్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐ జే యు జాతీయ కౌన్సిల్ సభ్యులు దుద్దుకూరు రామారావు, ఐజేయు జిల్లా కార్యవర్గం, యూనియన్ సభ్యులు ఇతర జర్నలిస్టులు, టీయూడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు లోగాని శ్రీనివాస్ అన్ని మండలాల నుంచి పాత్రికేయులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సైతం ఆత్మీయ విందుకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.





## మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ అనుదీప్



హైదరాబాద్ జూన్ 14 నవభూమి ప్రతినిధి: బదిలీల్లో భాగంగా హైదరాబాద్ నుండి ఖమ్మం కు బదిలీ అయిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఖమ్మం కలెక్టర్ గా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను హైదరాబాదులో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## రాజీపడితే ఇరువర్గాలు గెలిచినట్టే : జడ్జి కీర్తిచంద్రిక రెడ్డి

**ఇల్లెందు, -నవభూమి:** కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న పోలీస్ కేసులు రాజీపడదగిన, మనోవర్తి , గృహ హింస, చెక్ బౌన్స్, ప్రామిసరీ నోటు కేసుల్లో ఇరువర్గాలు కోర్టుకు వచ్చి రాజీ కుదుర్చుకున్నట్లైతే ఇరు వర్గాలు గెలిచినట్లే అవుతుందని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తిచంద్రిక రెడ్డి అన్నారు. శనివారం ఉదయం స్థానిక ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఇల్లందు మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజీపడదగిన కేసుల్లో కక్షిదారులు రాజీపడితే ఎంతో విలువైన కాలాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చన్నారు. కక్షిదారులు పంతాలకు పోకుండా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అంతర్జాతీయ ఒలింపిక్ డేను విజయవంతం చేయాలి : యుగంధర్‌రెడ్డి




**పాల్వంచ, -నవభూమి:** అంతర్జాతీయ ఒలింపిక్ డే ను విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ యుగంధర్‌రెడ్డి కోరారు.శనివారం ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం జూన్ 23ను పురస్కరించుకుని ఈ నెల 18 నుండి 23వ తేదీ వరకూ ఒలింపిక్ దినోత్సవ రన్ ను అశ్వరావుపేట నియోజకవర్గం నుండి మొదలుకుని కొత్తగూడెం నియోజకవర్గం వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ రన్‌లో రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా పాల్గొనాల్సిందిగా కోరారు.ప్రతి నియోజకవర్గంలో ఒలింపిక్ డే రన్ విజయవంతం చేయడం కోసం క్రీడాకారులు, క్రీడాభిమానులు, వివిధ క్రీడా సంఘ నాయకులు, కోచ్ లు, పుర ప్రముఖులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు నాగ సీతారాములు, ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ మహిదర్, వైస్ ప్రెసిడెంట్లు వై.వెంకటేశ్వర్లు, మొగిలి జాయింట్ సెక్రటరీలు ఆదినారాయణ, శ్రీధర్, ట్రెజరర్ కాశి, హుస్సేన్ పాల్గొన్నారు.

# అడ్మిషన్లు అంతంతే.. !

**ఖమ్మం -నవభూమి:** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఖమ్మం నగరంలోని నయాబజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం(2023–24) అడ్మిషన్లు 300 అయ్యాయి. ఇప్పుడు అదే కళాశాలలో ఈ విద్యా సంవత్సరం(2025–26) కేవలం 40 అడ్మిషన్లు మాత్రమే పూర్తయ్యాయి. జిల్లాలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన కళాశాలగా నయాబజార్‌కు పేరున్నప్పటికీ గత ఏడాది వచ్చిన వరదల వల్ల కళాశాలలో చాలా సమస్యలు తిష్టవేశాయి.ప్రభుత్వం ఏదో నామమాత్రంగా స్పందించగా.. దాతల సహకారంతో కళాశాలను మళ్లీ నిర్వహణలోకి తీసుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఈ కళాశాలలో అడ్మిషన్లు బాగా తగ్గాయి. 2015లో కేసీఆర్ ప్రభుత్వం పలు కళాశాలలకు ఊపిరిపోసింది. పేద విద్యార్థులు పదో తరగతితో చదువు ఆపేయాల్సిన దుస్థితి అసలే ఉండొద్దని, ఉన్నత విద్యను సామాన్యుడికి కూడా చేరువ చేశారు అప్పటి సీఎం కేసీఆర్. దీంతో మూత పడతాయనుకున్న పలు గ్రామీణ ప్రాంత ప్రభుత్వ జూనియర్ కళాశాలలు పేద విద్యార్థుల చేరికతో కళకళలాడాయి.వృత్తివిద్యా అధ్యాపకుల కిరికిరి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మంజూరైన, మంజూరుకాని పోస్టులకు సైతం ఫుల్, పార్ట్ టైం ఉద్యోగులను నియమించి జీతాలు చెల్లించింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పరిస్థితి లేదు. ఇద్దరేసి అధ్యాపకులతో నడవాల్సిన వృత్తి విద్యాకోర్సులను ఒక్కరికే పరిమితం చేసి విద్యార్థుల అడ్మిషన్లకు అవకాశం లేకుండా చేసింది. రెండో సార్ లేకపోవడంతో అడ్మిషన్లు తగ్గిపోతున్నాయి. ఒక్క అధ్యాపకుడే ప్రథమ, ద్వితీయ సంవత్సరంలోని విద్యార్థులకు చదువు చెప్పాల్సిన పరిస్థితి నెలకొంది. దీనివల్ల వృత్తి విద్యాకోర్సుల్లో చేరడానికి విద్యార్థులు సుముఖత చూపించడం లేదు.స్వీపర్లు, స్కావెంజర్లు లేరు..ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ప్రారంభంకాగానే కనీసం మౌలిక వసతుల కోసం అవసరమైన నిధులు మంజూరు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తాత్సారం చేస్తున్నది. పలుమార్లు కళాశాలల ప్రిన్సిపాల్స్ విజ్ఞప్తుల మేరకు ఈ ఏడాది రూ.10 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నది. కళాశాలలో టాయిలెట్స్ శుభ్రం చేయడానికి, తరగతి గదులను సక్రమంగా నిర్వహించడానికి ఒక్క కళాశాలకు కూడా స్వీపర్లు, స్కావెంజర్లు లేరు. గత ప్రభుత్వం మాత్రం కళాశాలల్లో మిగులు ప్రత్యేక ఫీజులను అందుకు వినియోగించుకోవచ్చంటూ అనుమతులు ఇచ్చింది. కళాశాలల్లో నెలకొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కొందరు దాతల సహాయం కోసం వెతుకులాడుతుండగా, మరికొందరు తమ జేబుల్లో నుంచి ఖర్చు పెడుతున్నారు.అడ్మిషన్లలోనూ లోపాలే ప్రైవేట్ కళాశాలలు డిసెంబర్, జనవరికల్లా అడ్మిషన్లు పూర్తిచేస్తున్నాయి. ప్రభుత్వ కళాశాలల్లో మే, జూన్‌లో అడ్మిషన్లు తీసుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలోని మొత్తం 21 జూనియర్ కళాశాలల్లో సుమారు 50కిపైగా అధ్యాపక పోస్టులు ఖాళీ ఉన్నాయి. విద్యార్థుల సంఖ్య తక్కువగా పలు కళాశాలల ప్రిన్సిపాల్స్ గత సంవత్సరాల్లో చదువు మానేసిన తమ కళాశాల విద్యార్థులనే తిరిగి ప్రవేశాలు కల్పించి విద్యార్థులు పెరిగినట్లుగా చూపించి అతిథి అధ్యాపక పోస్టులను కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.ఇటీవల ప్రిన్సిపాల్స్ జూమ్ సమావేశంలో ఇంటర్ బోర్డు కార్యదర్శి చేసిన వ్యాఖ్య కొంత ఆశ్చర్యాన్ని కలిగించింది. పట్టణాలకు చేరువగా ఉన్న కొన్ని ప్రభుత్వ కళాశాలలు ప్రైవేట్ కళాశాలల్లో చదివే విద్యార్థుల వివరాలను ప్రభుత్వ కళాశాలల్లో నమోదు చేయించి తమ కళాశాలల పేరుతో బోధన కొనసాగిస్తున్నట్లుగా బోర్డును తప్పుదారి పట్టిస్తున్నట్లుగా వ్యాఖ్యానించారు.16 కళాశాలల్లో 50లోపే అడ్మిషన్లు..జిల్లాలో 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలులున్నాయి. వీటిల్లో 16 కళాశాలల్లో 50లోపే అడ్మిషన్లు ఉన్నాయి. 50కిపైగా అడ్మిషన్లు కళాశాలలు పెనుబల్లి 65, సింగరేణి 81, ఏన్కూరు 54, ఖమ్మం బాలికల కళాశాల 76, ఏఎస్ఆర్ కళాశాలలో 146 జనరల్ సీట్లలో అడ్మిషన్లు నమోదయ్యాయి. తిరుమలాయపాలెం 2, కామేపల్లి 3, వేంసూరు 5, బోనకల్ 10, ముదిగొండ 13, వైరా 15, సత్తుపల్లి 22, సత్తుపల్లి బాలికలు 33, నయాబజార్ ఖమ్మం 30, బనిగండ్లపాడు 23, చింతకాని 31, కల్లూరు 33, నేలకొండపల్లి 40, సిరిపురంలో 42 అడ్మిషన్లు అయ్యాయి.జూన్ చివరివరకు అడ్మిషన్ల గడువు..బాలికల తల్లిదండ్రులు హాస్టల్స్ అడుగుతున్నారు. అడ్మిషన్లు పెంచేందుకు ప్రిన్సిపాల్స్‌కు తగిన సూచనలు చేశాం. జూన్ చివరి నాటికి అన్ని సమస్యలను అధిగమించి అడ్మిషన్ల సంఖ్య రెట్టింపు చేస్తాం. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను గెస్ట్ ఫ్యాకల్టీతో త్వరలో భర్తీ చేస్తాం. పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందేలా చర్యలు తీసుకుంటాం.

